
www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 14 జనవరి 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





పన్నుల వసూళ్లు వేగవంతం

ప్రజాశక్తి-నెల్లూరు
నగర పాలక సంస్థ పరిధిలో వాణిజ్య ప్రకటనల ప్రదర్శన పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను కమిషనర్ హరిత ఆదేశించారు. కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లో పట్టణ ప్రణాళికా విభాగం అధికారులతో కమిషనర్ సమీక్షా సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించిన కోర్టు కేసుల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని, నగర పాలక సంస్థ ఆస్తులపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంచాలని సూచించారు. సమీక్షా సమావేశంలో నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



రైతుకు పండుగ 'భరోసా' ఏదీ..?

రాష్ట్రంలోని రైతులకు 'రైతు భరోసా' పేరుతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం పండుగ పూట జిల్లాలోని రైతులకు అందలేదు. పండగకు ప్రభుత్వం అందించే రైతు భరోసా సహాయం విజయంలో కేంద్రం భరోసా ఇవ్వకపోవడంతో రాష్ట్రం ముందుకు రాలేదు. జిల్లా వ్యాపితంగా 2.15 లక్షల మంది రైతులకు భరోసా అందుతోంది. ప్రతేడాది రూ.290 కోట్లు ఇందుకోసం ఖర్చు చేస్తున్నారు. ఇప్పటి వరకు మూడేళ్లు ఈ పథకం అమలు జరిగింది. ప్రస్తుతం నాలుగో విడత ఇవ్వాల్సి ఉంది. ఏడాదికి మూడు విడతల్లో కేంద్రంతో కలుపుకొని 'వైఎస్ఆర్ రైతు భరోసా-పిఎం కిసాన్' పథకం కింద రూ.13,500 ఇస్తారు. ప్రతి ఏటా సంక్రాంతికి సొంత భూమి కలిగిన రైతులకు మూడవ కిస్తు రూ.2వేలు కేంద్రం, కౌలు రైతులకు రాష్ట్రం రూ.2వేలు ఇస్తుంది. పిఎం కిసాన్ మూడవ కిస్తు ఎప్పుడు జమ చేసేదీ కేంద్రం ఇప్పటీ స్పష్టం చేయలేదు. కౌలు రైతుల మూడవ కిస్తుపై రాష్ట్రం ఎలాంటి భరోసా ఇవ్వలేదు. సంక్రాంతికి అన్నదాతలకు భరోసా సాయం దక్కట్లేదు. కేంద్రం సొంత భూమి కలిగిన రైతులకు సంక్రాంతికి మూడవ కిస్తు జమ చేసినా చేయకపోయినా గడచిన మూడేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కౌలు రైతులకు భరోసా జమ చేసింది.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రైతులు పంటలు పండించడానికి అయ్యే పెట్టుబడులతో, విపత్తు నష్టాలతో, గిట్టుబాటు ధరల నష్టాలతో ప్రభుత్వాలు చేసే సహాయం నామమాత్రం. దీన్ని మూడు విడతల్లో అందిస్తున్నారు. సంక్రాంతికి ఇస్తామన్న మూడవ కిస్తు రూ.2 వేలను సైతం జమ చేయకుండా వాయిదా వేయడంపై రైతులు ఆవేదన చెందుతున్నారు. సంక్రాంతి అంటేనే రైతుల పండుగ. రైతు పండించిన పంటను ఇంటికి తీసుకొచ్చి సంతోషంగా పండుగ జరుపుకుంటారు. ఇప్పుడు ఆ పరిస్థితి కనిపించడం లేదు. పంటలు పొలాల్లో ఉండగానే సంక్రాంతి జరిగిపోతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇస్తామన్న సాయం విషయంలో ఆలస్యం చేస్తుంది. ప్రతేడాది రైతు భరోసా కింద ఒక్కో రైతుకు రూ.13,500 ఏడాదిలో అందిస్తారు. ఇప్పటి వరకు మూడు విడతల్లో అందజేశారు. ఏప్రిల్-జులై, ఆగస్టు-నవంబర్, డిసెంబర్-మార్చి కింద వర్గీకరించారు. తొలి కిస్తులో కేంద్రం రూ.2 వేలు, రాష్ట్రం 5,500 మొత్తం 7,500 సొంత భూమి కలిగిన వారికి అందజేస్తారు. రెండవ కిస్తు కేంద్రం 2 వేలు, రాష్ట్రం 2 వేలు జమ చేయాలి. రెండవ కిస్తులోనే రాష్ట్రం తన నిధులతో కౌలు రైతులకు, అటవీ హక్కుల చట్టం (ఆర్ఒఎఫ్ఆర్) రైతులకు, దేవాలయ భూముల కౌలు దారులకు ఒకేసారి రెండు కిస్తులూ కలిపి రూ.11,500 ఇవ్వాలి. మూడవ కిస్తును కేంద్రం 2 వేల వంతున సొంత భూమి కలిగిన రైతులకు ఇవ్వాలి.మూడవ కిస్తులో సొంత భూమి రైతులకు రాష్ట్రం ఇచ్చేదేమీ లేదు. కేవలం కౌలు, ఆర్ఒఎఫ్ఆర్, ఎండోమెంట్ రైతులకు రూ.2 వేలు ఇస్తోంది. ఈ మూడవ కిస్తును సంక్రాంతి ముందు ఇవ్వాలి. ఇప్పటి వరకు రైతులకు ఆ సాయం అందలేదు. జిల్లా వ్యాపితంగా 2.15 లక్షల మంది రైతు భరోసా కింద నమోదు చేసుకున్నారు. ప్రతేడాది ఒక్కో రైతుకు రూ.13,500 అంది స్తున్నారు. ప్రతేడాది జిల్లా వ్యాపితంగా రూ. 290 కోట్లు రైతు భరోసా పథకం కింద అందిస్తున్నారు. జిల్లాలో ఐదు వేల మంది కౌలు రైతులు ఈ పథకంలో ఉన్నారు. ఎస్సి, ఎస్టి, బిసి రైతులకు మాత్రమే భరోసా ఇస్తున్నారు. కేంద్రం ఇవ్వాల్సిన కిస్తు ఇవ్వకపోవడంతో రాష్ట్రం మౌనంగా ఉంది. ఈ పండుగకు రైతులకు అందాల్సిన

- ◆2.15 లక్షల మంది రైతులు
- ◆రూ.290 కోట్లు నగదు
- ◆5 వేల మంది కౌలు రైతులు

ఓడి.ఆర్ఒఎఫ్ఆర్, ఎండోమెంట్ రైతులూ తక్కువే. బిసి కౌలు రైతులకు రైతు భరోసా అందడం లేదు. ఆర్ఒఎఫ్ఆర్, ఎండోమెంట్ రైతులు భరోసాకు అర్హులు. వారికి రూ.2 వేల చొప్పున జమ చేయాల్సి ఉంది. కేంద్రం మొత్తానికే కౌల్దార్లకు పిఎం కిసాన్ సహాయం ఇవ్వట్లేదు. సొంత భూమి దారులకే ఇస్తోంది. ఎలాగో సొంత భూమి సాగుదారులకు కేంద్రం సంక్రాంతికి సహాయం జమ చేయట్లేదు. రాష్ట్ర సర్కారు తాను కౌలు దారులకు ఇవ్వాల్సిన



నినాదాలు చేస్తున్న కౌలు రైతు సంఘం నాయకులు, రైతులు (ఫైల్ ఫొటో)

భరోసా సాయం అందలేదు.

'సాయం' గోరంత..!

సంక్రాంతి ముందు ఇచ్చే మూడవ కిస్తుకు రాష్ట్రం భరించే నిధులు అతితక్కువ. జిల్లా వ్యాపితంగా లక్షల మంది కౌలు రైతులున్నారు. తొలి విడతలో 70 వేల మంది కౌలు రైతులుగా జిల్లాలో నమోదు చేసుకున్నారు. ప్రస్తుతం నిబంధనలతో కేవలం 5 వేల మందికి కౌలు రైతులకు మాత్రమే భరోసా అందుతో సహాయాన్ని వాయిదా వేసుకున్నట్లు చెబుతున్నారు. కేంద్రం ఉదాసీనత వల్ల జిల్లాలోని రైతులకు ఈ సంక్రాంతికి అందాల్సిన భరోసా సాయం ఇప్పటి వరకు అందలేదు. చేసేది గోరంత సాయం విషయంలోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా జిల్లాలోని రైతులకు భరోసా అందని పరిస్థితులున్నాయి.

ఈవిఎంల భద్రతకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

ప్రజాశక్తి-నెల్లూరు:ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవిఎం) భద్రతకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగరంలోని ఆర్‌డిఒ కార్యాలయ ప్రాంగణం లోని వివి ప్యాట్లు భద్రపరిచే గోడౌన్ లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ కు సంబంధించిన వివి ప్యాట్లు, కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఈవిఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోడౌన్ ను క్షుణంగా తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు. ఈవిఎం గోడౌన్ వద్ద ఏర్పాటు చేసిన సిసి కెమెరాల తీరును పరిశీలించి అవసరమైన సూచనలను సంబంధిత అధికారులకు, సిబ్బందికి జారీ చేశారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ మాలోల, వైసిపి ప్రతినిధి మురళిధర్ రెడ్డి, బిఎస్‌పి పార్టీ ప్రతినిధి శ్రీరామ్, టిడిపి ప్రతినిధి షేక్ రసూల్, సిపిఐ పార్టీ ప్రతినిధి వై.ఆదినారాయణ, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ చక్రధర్‌బాబు

ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు

ప్రజాశక్తి-నెల్లూరు: విద్యుత్ ప్రమాదాలు నివారణలో భాగంగా వినియోగ దారులు, రైతులు సిబ్బంది తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్తు శాఖ సూపరింటెండింగ్ ఇంజినీర్ బి. వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. శుక్రవారం విద్యుత్తు భవన్‌లోని ఆయన ఛాంబర్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా విద్యుత్ వినియోగదారులు, రైతులు పాటించాల్సిన కొన్ని సూచనలు తెలియజేశారు.

కోడిపందేలు నిర్వహిస్తే చర్యలు

ప్రజాశక్తి-లింగసముద్రం: సంక్రాంతి పండుగ సందర్భంగా స్థానిక పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ కార్యక్రమాలు నిర్వహించకూడదని ఎస్ఐ ఆవుల వెంకటేశ్వర్లు శుక్రవారం చెప్పారు.కోడి పందేలు, జూదాలు, ఇతర కార్యక్రమాలు నిర్వహిం చరాదని పోలీస్ వారి నిబంధనలను ఉల్లంఘిస్తే కఠినచర్యలు ఉంటాయని చెప్పారు.

జిఒ నెంబరు ఒకటితో హక్కులకు భంగం

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జిఒ నెంబరు ఒకటి ప్రజాస్వామ్య హక్కులకు భంగం కలిగించే విధంగా ఉందని, అటువంటి దానిని తక్షణమే రద్దు చేస్తూ నిర్ణయం తీసుకోవాలని సిపిఎం, సిపిఐ, టిడిపి నాయకులు తీర్మానం చేశారు. శుక్రవారం ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో సంతపేటలోని సిపిఐ కార్యాలయంలో రాజ్యాంగాన్ని పరిరక్షించాలని జీవో నెంబర్ ఒకటి రద్దు చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ, సిపిఎం, టిడిపి జిల్లా కార్యదర్శులు దామ అంకయ్య, మూలం రమేష్, చేజర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర పోరాటం చేసే సమయంలో 1861 సంవత్సరంలో బ్రిటిష్ వారు పోరాటాలపై ఉక్కు పాదం మోపాలని జీవో నెంబర్ ఒకటిని అమలులోకి తీసుకొచ్చారన్నారు. స్వాతంత్రం వచ్చి దాదాపు 75 సంవత్సరాలు ఎంతోమంది ఈ రాష్ట్రాన్ని పరిపాలించారు. ఎవరు బ్రిటిష్ వారు తీసుకొచ్చిన జీవో నెంబర్ ఒకటిని తీసుకురాలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి బ్రిటిష్ వారి తరహాలోనే ఉద్యమాలకు ఉక్కు పాదం మోపాలని జీవో నెంబర్ ఒకటిని తీసుకురావడం పరిశీలిస్తే బ్రిటిష్ పాలకుల విధానాన్ని మన రాష్ట్రంలో తీసుకొస్తున్నట్లు ఉందన్నారు. అటువంటి జిఒను ఉపసంహరించుకుంటే వైసిపి ప్రభుత్వానికి చరమగీతం పాడుతామన్నారు. సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణ కోసం నియోజకవర్గాల వారీగా కమిటీలు ఏర్పాటు చేసి జీవో నెంబర్ 1 కాపీలను భోగిమంటల్లో తగలబెట్టాలని, జిల్లా సదస్సు ఈనెల 20 నుంచి 22వ తేదీ లోపల జరపాలని తీర్మానించినట్లు తెలిపారు. అంతే కాకుండా జిల్లాలో జరిగే హక్కుల ఉల్లంఘన సంఘటనలపై నిజ నిర్ధారణ కమిటీలు వేసి విచారణ జరపాలని ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానాలు చేశారు. అనంతరం సిపిఐ కార్యాలయం వద్ద జీవో నెంబర్ ఒకటి కాపీలను తగలబెట్టారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు ఫయాజ్, పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎల్లంకి వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు మాదాల వెంకటేశ్వర్లు, అజయ్, యానాదయ్య, సిపిఐ నాయకులు రామరాజు, సిరాజ్, నంది పోగు రమణయ్య, షాన్‌వాజ్, అజీజ్, మున్నా బాదుల్లా తదితరులు పాల్గొన్నారు


ప్రతులను బోగిమంటలో దగ్ధం చేస్తున్న నాయకులు

కోడిపందేలు నిర్వహిస్తే చర్యలు:ఎస్‌పి

ప్రజాశక్తి-నెల్లూరు:సంక్రాంతి పండుగ నేపథ్యంలో ప్రజలు వారి వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని, జిల్లాలో కోడిపందేలు, జూదాలు నిర్వహించరాదని, ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిసినా, అందుకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌పి సిహెచ్ విజయరావు హెచ్చరికలు జారీ చేశారు. శుక్రవారం ఆయన పత్రికలకు ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లాలో ఎవరైనా పేకాట, అసాంఘిక కార్యక్రమాలు, కోడి పందాలు నిర్వహించినా, పాల్గొన్నా వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవన్నారు.ప్రత్యేక బందాలతో ఆయా ప్రదేశాలలో ఎప్పటికప్పుడు పోలీస్ పటిష్ట నిఘా ఏర్పాట్లు చేశామన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి-వలేటివారిపాలెం: మండలంలోని బడేవారిపాలెం గ్రామస్తుల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పోటీలను తిలకించారు. లీగ్ దశలో కలవళ్ల జట్టుపై విజయం సాధించిన బడేవారిపాలెం జట్టు క్రీడాకారులను అభినందించారు. బహుమతులను అందజేశారు.


అక్రమ మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-కందుకూరు:ఇతర రాష్ట్రాల మద్యం తీసుకొచ్చి ఇక్కడ విక్రయిస్తున్న మండలంలోని కొండముడుసుపాలెం గ్రామానికి చెందిన ముప్పా రవితేజను అరెస్టు చేసినట్లు ఎస్ఇబి సిఐడి వెంకటేశ్వరరావు చెప్పారు. శుక్రవారం స్థానిక ఎస్ఇబి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిఐ వెంకటేశ్వరావు మాట్లాడారు. కర్ణాటక రాష్ట్రం మద్యాన్ని కందుకూరుకి తీసుకొచ్చి అమ్ముతున్నారని పక్కా సమాచారం రావడంతో గ్రామంలో సోదాలు నిర్వహించగా 48 ఫుల్ బాటిల్స్ మద్యం దొరికిందన్నారు. 11 రకాల బ్రాండ్లుతో ఉన్న వీటి విలువ దాదాపు లక్ష యాభై వేల రూపాయలు ఉంటుందని చెప్పారు. కర్ణాటకలో తక్కువ ధరకు మద్యం కొనుగోలు చేసి ఇక్కడ అదనపురేట్లకు అమ్మి సొమ్ము చేసుకోవాలని ఉద్దేశంతో రవితేజ తీసుకువచ్చినట్లు చెప్పారు. పొరుగు రాష్ట్రాల మద్యం ఇక్కడికి తీసుకురావడం నేరమని చెప్పారు. మద్యం స్వాధీనం చేసుకోని రవితేజ పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా విలేకరులు పట్టణంలో విచ్చలవిడిగా గంజాయి విక్రయాలు జరుగుతున్న విషయాన్ని అడిగారు. గంజాయి పై నిఘా పెట్టి ఉన్నామని ఉప్పుచెరువు, ఏకలవయ్య నగర్, బండ పాలెం ప్రాంతాల్లో విక్రయాలు జరుగుతున్నట్లు తమకు సమాచారం ఉందన్నారు. ఎక్కడైనా విక్రయిస్తున్నట్లు సమాచారం ఇస్తే దాడులు చేస్తామని చెప్పారు. సమావేశంలో ఎస్ఇబి ఎస్ఐ డి.మౌలాలి పాల్గొన్నారు.


మద్యాన్ని చూపిస్తున్న సిఐ

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-వలేటివారిపాలెం:మండలంలోని అమ్మపాలెం గ్రామ పంచాయతీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాలని కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డికి ఆ గ్రామ ప్రజలు విన్నవించుకున్నారు. శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. అమ్మపాలెంతో పాటు బంగారక్కపా లెంలోనూ పాల్గొన్న ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఎక్కువమంది డ్రెయినేజీ సమస్యతో పాటు, ఇళ్ల ముందు నిలిచిన మురుగును తొలగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సైడు కాలువలు కట్టించాలన్నారు. పలువురు భూసమస్యలను పరిష్కరించాలని కోరారు. తమకు ఇళ్ల పట్టాలిప్పించాలని విన్నవించారు. గ్రామ పంచాయతి స్థాయిలోనే పారిశుధ్యం మెరుగుదల, కాలువలు కట్టించడం వంటి పనులు చేయాల్సి ఉందని ఎంఎల్ఎ ప్రజలకు తెలియజేశారు. వీధిలైట్లు సర్పంచ్‌దే బాధ్యతన్నారు. సర్పంచులు బాధ్యతగా ఉండాలన్నారు. దేవాలయంకు వెళ్లే దారికి మరమ్మత్తులు చేయించాలని సర్పంచ్ సిహెచ్ ఓబులుకొండయ్య కోరారు. ఉపాధిహామీ పథకం పనుల గుర్తింపు సమయంలో పనిని పెట్టించుకోవాల్సి ఉందన్నారు. పంచాయతీ స్థాయి సమస్యలనే ప్రజలు ఎక్కువగా ప్రస్తావించారని, ఆయా సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని సర్పంచ్‌కు సూచించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు వరికూటి సంజీవరెడ్డి, జెడ్‌పిటిసి ఇంటూరి భారతి, ఎంపిపి పొనుగోటి మౌనిక, పోలినేనిపాలెం ఎంపిటిసి చింతలపూడి రవీంద్ర, వైసిపి నాయకులు ఇంటూరి హరిబాబు, బాపతు మాలకొండారెడ్డి, నత్తా బాబురావు, ఉన్నం వెంకటేశ్వర్లు, వీరాస్వామి, కుంబాల క్రాంతి, వేణుగోపాల్‌రెడ్డి, అధికారులు, ఎంపిడిఒ షేక్ రఫీక్ అహ్మద్, తహశీల్దార్ కెవిబిటి సుందరమ్మ, ఆర్ఐ కుంచాల నరసయ్య, విద్యుత్ ఎఇ మధుబాబు, ఎపిఒ సమీర్‌బాషా, ఎంఇఒ రవికుమార్‌తో పాటు పలువురు అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఎల్ఎ మానుగుంట

పలుచోట్ల సంక్రాంతి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కందుకూరు: నియోజకవర్గ ప్రజలకు ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగువారి సాంప్రదాయమైన భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ప్రజలు సుఖ సౌఖ్యాలతో, భోగభాగ్యాలతో, పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఇతర ప్రాంతాల నుంచి సొంత గ్రామాలకి వచ్చేవారు జాగ్రత్తగా రావాలని విజ్ఞప్తి చేశారు.

టిడిపి నేత ఇంటూరి

కందుకూరు నియోజకవర్గ ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగ సందర్భంగా కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. బంధుమిత్రుల కోలాహలాల నడుమ పండుగని జరుపుకోవాలని కోరారు.

కంచర్ల శ్రీకాంత్

కందుకూరు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల ప్రజలకు టిడిపి తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగువారికి అత్యంత ప్రాముఖ్యమైన భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలని కోరారు.

నెల్లూరు

రంగవల్లులు... గొబ్బెమ్మలు... గంగిరెద్దులు... కోలాటాలు... హరిదాసు కీర్తనల నడుమ నగర మునిసిపల్ కార్పొరేషన్ ముందస్తు సంక్రాంతి శోభతో సందడి చేసింది. శుక్రవారం కార్పొరేషన్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ముందస్తు సంక్రాంతి సంబరాలలో నగర మేయర్ స్రవంతిజయవర్ధన్, కమిషనర్ హరితలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

కలెక్టర్ చక్రధర్‌బాబు

జిల్లా సర్వతోముఖాభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ కె వి ఎన్ చక్రధర్ బాబు పిలుపునిచ్చారు. భోగి, సంక్రాంతి, కనుమ పర్వదినాలను పురస్కరించుకుని జిల్లా ప్రజలకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గతేడాది అన్ని రంగాల్లో జిల్లా అభివృద్ధి పథంలో పయనించిందన్నారు.

మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-లింగసముద్రం: సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణంలోనిరామక్రిష్ణాపురం యాదవ్ యూత్ ఫోర్స్ వారు ఏర్పాటు చేసిన గోకుల్ కృష్ణ మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను మండల పరిషత్ అధ్యక్షులు పెన్నా కృష్ణయ్య శుక్రవారం ప్రారంభించారు.ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ప్రాంతాల్లో ఉంటున్న వారందరూ సంక్రాంతి పండుగకు ఊరికి రావడం జరుగుతుందని, వారికి ఈ క్రికెట్ టోర్నమెంట్ ఎంతో ఉత్సాహాన్ని ఇస్తుందన్నారు. తొలిసారి యాదవ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ టోర్నమెంట్ విజయవంతం కావడానికి అందరూ సహకరించాలన్నారు.ప్రశాంత వాతావరణంలో జరుగుతున్న పోటీల్లో పాల్గొనే టీములు ఉత్సాహ భరితంగా ఆడాలని ఆకాంక్షించారు.అనంతరం ఆయన కొంత సమయం బ్యాటింగ్ చేసి ఉత్సాహపరిచారు.


టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

స్వర్ణ యంత్రానికి విరాళం

ప్రజాశక్తి-కందుకూరు:పట్టణంలోని శ్రీఅంకమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణనికి స్థానిక శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయం పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా అమ్మవారి పాదాలు చెంత ప్రతిష్ఠింపజేసే స్వర్ణ యంత్రానికి కలవళ్ల వాస్తవ్యులు అబ్బూరి మాధవరావు సతీమణి మాధవి రూ.5,121లను విరాళంగా ఆలయ ప్రాంగణంలో కమిటీ సభ్యులు ఆవుల మాధవరావుకి అందజేశారు.


మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

బివి రాఘవులును కలిసిన నాయకులు

కందుకూరు: సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు ఆయన స్వగ్రామంమైన కందుకూరు మండలం మోపాడుకు సంక్రాంతి సందర్భంగా వచ్చిన ఆయనను శుక్రవారం సిపిఎం కందుకూరు నియోజకవర్గ నాయకులు ముప్పరాజు కోటయ్య, జి. వెంకటేశ్వర్లు, ఎస్.ఎ.గౌస్, జివిబి కుమార్, డి ఎం.రాయుడు కలిశారు. ఈ సందర్భంగా రాఘవులు పార్టీ కార్యక్రమలు, ఇక్కడ పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు.

ఎన్‌టిఆర్ వర్ధంతికి 'పోతుల'కు ఆహ్వానం

ప్రజాశక్తి-కందుకూరు: ఈనెల 18వ తేదీ పట్టణంలో జరిగే కీర్తిశేషులు నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొనాలని కోరుతూ మాజీ శాసన సభ్యులు పోతుల రామారావును టిడిపి నాయకులు ఆహ్వానించారు. టంగుటూరు గ్రామంలోని పోతుల రామారావును పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీనివాసరావు, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ రఫీ కలిసి ఆహ్వానం పలికారు. ప్రతేడాది తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కందుకూరులో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహిస్తారు. దానిలో భాగంగానే జరిగే కార్యక్రమంలో పాల్గొనాలని పోతుల రామారావుకు ఆహ్వానం పలికారు.

భోజన ప్యాకెట్లు అందజేత

ప్రజాశక్తి -కందుకూరు:కందుకూరు ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదవారికోసం కందుకూరు ఊరిబయట నిస్సహాయులైన వద్దులను, వికలాంగులను గుర్తించి వారికి శుక్రవారం భోజన ప్యాకెట్లు అంద జేశారు. ప్రతి ఒక్కరూ తమ సామాజిక బాధ్యతగా పేదవారికి సహాయం అందిస్తే సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని ఫౌండేషన్ సెక్రటరీ షంషేర్ అన్నారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ సాజిద్, ట్రెజరర్ హఫీజ్, ఇన్‌చార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్, షంషుద్దీన్ పాల్గొన్నారు.

భారతదేశ వృద్ధిలో అందరూ భాగస్వాములవ్వాలి

ప్రజాశక్తి-వెంకటాచలం

వేగంగా అభివద్ధి చెందుతున్న భారతదేశ వద్ధిపథంలో అందరూ భాగస్వాములవ్వాలని మాజీ భారత ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు పేర్కొన్నారు.సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నెల్లూరు స్వర్ణ భారత్ ట్రస్ట్ లో శుక్రవారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కతి సాంప్రదాయాలు ఎంతో ఉత్కష్టమైనవని, వాటిని భావి తరాలకు అందించే ఉత్తమ మార్గం పండుగలు జరుపుకోవటమేనని తెపారు. పండుగలు అంటే కొత్త దుస్తులు, పిండి వంటలే కాదని, మన సంస్కతి, సంప్రదాయాలను తెలియజేయడంతో పాటు, మన పెద్దలు చూపిన మార్గంలో ముందుకు సాగాలన్న స్ఫూర్తిని అందిస్తాయన్నారు. సంక్రాంతి రైతుల పండుగ అని అభివర్ణించారు. తెలుగు లోగిళ్లకు సంక్రాంతి తొలి కాంతులను తీసుకువస్తుందన్న, మన ఆనందాన్ని నలుగురితో పంచుకోవాలన్న షేర్ అండ్ కేర్ అనే భారతీయ ధర్మంలోని మూల సూత్రాన్ని ఈ పండుగ తెలియజేస్తుందన్నారు. పాతను వదలి కొత్త మార్గంలో సాగాలనే సందేశాన్ని భోగి, పెద్దలను గౌరవించాలన్న సందేశాన్ని సంక్రాంతి, ప్రకతిని-పశు సంపదను కాపాడుకోవలన్న స్ఫూర్తిని కనుమ పండుగలు అందజేస్తాయన్నారు.అనంతరం మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే ఉన్నత స్థాయికి ఎదిగినా, నిరంతరం ఈ ప్రాంత అభివద్ధికి పాటుపడే వ్యక్తి వెంకయ్య నాయుడు గారన్నారు. సంస్కతి సాంప్రదాయాలను రాబోయే తరాలకు ఆస్తులుగా అందించాలనే ప్రయత్నం చాలా గొప్పదన్నారు. మరో అతిథిగా పాల్గొన్న సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నో పదవులు అలంకరించినప్పటికీ, పదవిలో ఉన్నా లేక పోయినా, ఎటువంటి మార్పులేని గొప్ప వ్యక్తిత్వం వెంకయ్య నాయుడు సొంత మన్నారు.కార్యక్రమంలో భాగంగా స్వర్ణభారత్ ట్రస్ట్ ఆవరణలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు, మాజీ మంత్రి కామినేని శ్రీనివాసరావు, డిఆర్‌డిఎ మాజీ చైర్మన్ సతీష్ రెడ్డి పాల్గొన్నారు.


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి కాకాణి

చిల్డ్రన్స్ పార్కు రోడ్డులో భారీ వాహనాలను తిరగనివ్వం

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలో చిల్డ్రన్స్ పార్క్ ఏరియాలో కొన్ని రోజుల నుంచి ఐరన్‌లోడుతో భారీ లారీలు తిరుగుతుండడంతో ఆ ప్రాంత ప్రజల ప్రాణాలకు రక్షణ కరువైపోయిందని, జిల్లా అధికారులు వెంటనే ఈ సమస్యపై స్పందించి ఈ ప్రాంతంలో భారీ వాహన ప్రయాణాన్ని నిషేధించాలంటూ సిపిఎం నాయకులు ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక సిపిఎం నాయకులు కాయం శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఇప్పటికే అనేకసార్లు భారీ వాహనాల ప్రయాణం వల్ల రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నాయన్నారు. ఈ ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సిపిఎం నిరసన తెలియజేసినప్పటికీ ఫలితం కనిపించడం లేదన్నారు. గురువారం రాత్రిచిల్డ్రన్స్ పార్క్ దగ్గర ఒక వ్యక్తిని లారీ ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వైద్యం కోసం హాస్పిటల్ కి తరలించామన్నారు. ఈ సమస్యపై పలుమార్లు పోలీస్ అధికారులకు తెలియజేశామని పట్టించుకోలేదని ఇప్పటికైనా అధికారులు పట్టించుకొని తగు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పార్టీలకతీతంగా 16 డివిజన్ ఆధ్వర్యంలో లారీలు అడ్డుకుంటామన్నారు. అదేవిధంగా యాక్సిడెంట్ గురైన వ్యక్తిని మెరుగైన వైద్యం అందించాలని వారి కుటుంబాన్ని ఆదుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు సంపూర్ణమ్మ, బాబు, వెంకటేశ్వర్లు, సుధాకర్, కుమార్ పాల్గొన్నారు.



చెత్త సంపద కేంద్రానికి గుర్తింపు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మోడల్ ట్రైనింగు సెంటర్‌గా కరటంపాడు చెత్త సంపద కేంద్రంగా జిల్లా అధికారులు గుర్తించారని ఎంపిడిఒ సి.శ్రీనివాసులు తెలియజేశారు. శుక్రవారం మండల అధ్యక్షులు కేత వేణుగోపాలరెడ్డితో కలిసి ఆయన కరటంపాడు చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని 15వ ఆర్థిక సంఘం నుంచి రూ.2లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన నాడప్ తొట్టెలను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ షెడ్‌ను మరింత పచ్చ ధనంతో ఆహ్లాదకరంగా రూపొందించాలని ఆయన పంచాయతీ కార్యదర్శి అంకయ్యకు సూచించారు. కార్యక్రమంలో ఎంపిటిసి షేక్ ఖాసింషా, అరవీడు సర్పంచ్ సురం ప్రసాద్, చిరువెల్ల సర్పంచ్ బోలిగర్ల వెంకటేశ్వర్లు, జెడ్‌పిటిసి పెమ్మసాని శ్రీనివాసులు నాయుడు, వైసిపి నాయకులు రాజేంద్ర, అరవీడు కార్యదర్శి ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

ఆదరణ కేంద్రంలో భోజనం పంపిణీ

ప్రజాశక్తి-బిట్రగుంట : మండలంలోని భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో హైదరాబాదులో నివాసం ఉంటున్న షేక్ పర్వేజ్ మంచాలను, భోజనం అందజేశారు. ఈ సందర్భంగా షేక్ సమీవుల్లాబాషా మాట్లాడుతూ బిట్రగుంట కాపురస్తులు హైదరాబాదులో నివాసముంటున్న షేక్ ఫర్వేజ్ గత రెండు రోజుల క్రితం ఆదరణ కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఏమి సదుపాయాలు తక్కువ ఉన్నాయో తనను అడిగినట్లు తెలిపారు. మంచాలు కావాలని చెప్పడంతో ఫర్వేజ్ ఎంతో పెద్ద మనసు చేసుకొని నాలుగు మంచాలు, భోజనం అందించారన్నారు. కార్యక్రమంలో ఆదరణ కేంద్ర డైరెక్టర్ డాక్టర్ సింహాద్రి, భవాని, ఫర్వేజ్ కుటుంబ సభ్యులు షాకీర్, షాహుల్, యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

ఆదాయపన్ను చెల్లింపుల్లో డిడిఒలదే బాధ్యత

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన ఆదాయ పన్ను చెల్లింపుల్లో ఆయా శాఖల డిడిఒలదే పూర్తి బాధ్యత అని విజయవాడ ఆదాయ పన్ను శాఖ అదనపు కమిషనర్ కె. శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ఆదాయ పన్నుకు సంబంధించి ఉద్యోగులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదాయ పన్ను శాఖ అదనపు కమిషనర్ కె. శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించి ఆదాయపన్ను చెల్లింపు వ్యవహారాల్లో డిడిఒలు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. తిరుపతి ఆదాయ పన్ను శాఖ అధికారి ఎస్ రాజశేఖర్, జిల్లా ఖజానా కార్యాలయం డిప్యూటీ డైరెక్టర్ గంగాధర్, ఏటిఓ లోకేష్ బాబు, ఎస్టిఓ రహమాన్, డిడిఒలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

జనార్థన్‌రెడ్డి కాలనీలో క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి-నెల్లూరు : నందమూరి ఎన్‌టి రామారావు శత జయంతి ఉత్సవాల్లో భాగంగా జనార్థన్‌రెడ్డి కాలనీలో టిడిపి నగర ఇన్‌ఛార్జి కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి ఆదేశాల మేరకు యువతకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. శుక్రవారం క్రీడా పోటీలను 53,54 క్లస్టర్ ఇన్చార్జి జహీర్,మమీడల.మధు, బీసీ సెల్ అధ్యక్షులు కప్పిర శ్రీనివాసులు, పిట్టి సత్యనాగేవార్ రావు,కువ్వారపు బాలాజీ, ప్రశాంత్ కిషోర్ లు ప్రారంభించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా యువకులకు ఈ క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి ఏటా నిర్వహిస్తున్నట్లే ఈ సారి కూడా కోటంరెడ్డిఆదేశాలమేరకు ఏర్పాటు చేశామన్నారు. ఈ పోటీల ప్రారంభోత్సవానికి కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి హాజరవ్వాల్సిందని, కానీ ఆయన ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారని వివరించారు.

క్రీడలతో మానసికోల్లాసం

ప్రజాశక్తి-పొదలకూరు : క్రీడలతో మానసిక ఉల్లాసం, ఉత్సాహంతో పాటు శారీరకంగా, మానసికంగా దఢంగా ఉండటానికి ఎంతో దోహదపడుతాయని సిఐ సంగమేశ్వర రావు, ఎస్ఐ కరిముల్లా అన్నారు. పట్టణంలోని సంగం రోడ్డు సమీపంలోని తెలుగు గంగ కాలువ వద్ద మైదానంలో ఫ్రెండ్స్ క్రికెట్ టోర్నమెంట్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం ప్రారంభమైంది.ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా పొదలకూరు సిఐ, ఎస్ఐలు ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. 15 సంవత్సరాలుగా ప్రతి ఏటా సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నటువంటి ఆర్గనైజర్లు రవికుమార్, బాలకృష్ణలను అభినందించారు. బెస్ట్ బౌలర్, బెస్ట్ బ్యాట్స్‌మెన్, బెస్ట్ ఆల్ రౌండర్‌లకు ప్రత్యేక బహుమతులు అంద జేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ క్రికెట్ టోర్నమెంట్ సభ్యులు మనోహర్ నాగభూషణం, క్రీడాకారులు పాల్గొన్నారు.

మేలుజాతి పశువులతో లాభాలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మేలు జాతి పశువుల ద్వా రా అధిక దిగుబడి సాధించొచ్చని విజయ డెయిరీ మాజీ చైర్మన్ చిల్లకూరు సుధీర్ రె డ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పొట్లపూడి గ్రామంలో "నేటి పెయ్యదూడ రేపటి పాడి పశువు" కార్యక్రమా న్ని పురస్కరించుకొని లేగ దూడల ప్రదర్శన" జరిగింది. శిభిరాన్ని పశు సంవర్థక శాఖ సంయుక్త సంచాలకు లు, డాక్టర్ బి. మహేశ్వరుడుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు లేగ దూడలను సంరక్షించుకొని, మేలు జాతి పాడి పశువు లుగా అభివద్ధి చేసుకోవాలని సూచించారు. డాక్టర్ మహే శ్వరుడు మాట్లాడుతూ రా ష్ట్రీయ గోకుల్ మిషన్లో భాగంగా అమలు చేస్తున్న జాతీయ కత్రిమ గర్భధారణ కార్యక్రమం ద్వారా రైతులు మేలు జాతి పశువుల ఉత్పత్తి కోసం లేగ దూడల పెంపకం చేపట్టి తమ ఆదాయ అభివృద్ధితో జీవన ప్రమాణాలు పెంపొందించు కోవాలని తెలిపారు. ప్రతి మండలంలో డాక్టర్లు ఇటు వంటి శిబిరాలను ఏర్పాటు చేస్తారని తెలిపారు. జిల్లా పశు గణాభివృద్ధి సంఘం ఉప సంచాలకులు డాక్టర్ టి.సోమయ్య మాట్లాడుతూ రైతులు కత్రిమ గర్భధారణ కార్యక్రమంలో పెయ్య దూడలు ఆడవి మాత్రమే పు ట్టెందుకు అవకాశవం ఉన్న వీర్యంను ప్రభుత్వం సబ్సి డీతో సరఫరా చేస్తోందన్నారు. మొదటి బహుమతి తాతా సరోజనమ్మ, రెండవ బహుమతి వడ ఆదిశేషమ్మ, మూడవ బహుమతి లేబూరు వెంకటరమణమ్మ, ప్రోత్సాహిక బహుమతులను పోలంరెడ్డి శ్రీకాంత్, ఏపూరు రమేష్, పట్టపు శివనారాయణలు అందుకున్నారు. శిబిరంలో న్యాయ నిర్ణేతలుగా డాక్టర్లు బి. మురళికృష్ణా, ఆర్.వసంతరాయులు, పి.నరేష్ వ్యవహరించారు. కార్యక్రమంలో జిల్లా పశుగ ణాభివద్ధి సంఘం, పశువై ద్యధికారి డాక్టర్ ఆర్. వసంతరాయులు, పశువై ద్యధికారులు డాక్టర్ పి.నరేష్. శ్రీనివాసులు, ప్రవీణ కుమార్, లైవ్ స్టాక్ అసిస్టెంట్ ఎస్.కె. షఫి, స్థానిక సి బ్బంది, పశువుల రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పెంచలకోనలో పూజలు

ప్రజాశక్తి-రాపూరు : పెంచలకోనలో లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో శుక్రవారం ధనుర్మాస ఉత్సవంలో భాగంగా శ్రీ గోదా అమ్మవారికి విశేష పూజలు ఆస్థాన సేవ, క్షేత్రోత్సవం ప్రధాన అర్చకులు ,వేదపండితుల మంత్రోచ్చారణ లతో అత్యంత వైభవంగా నిర్వహించారు.

అక్రమ రవాణా చేస్తే చర్యలు

ప్రజాశక్తి-రాపూరు : ఎర్రచందనం అక్రమ రవాణా చేసే స్మగ్లర్ల పై కొరడా ఝుళిపిస్తామని అటవీశాఖ జిల్లా అధికారి ఆవుల చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం ఆయన రాపూరు అటవీశాఖ రేంజి పరిధిలో అటవీ చెక్ పోస్టులను ఆకస్మిక తనిఖీ చేశారు.అనంతరం రాపూరు అటవీశాఖ కార్యాలయంలో రికార్డులను పరిశీలించి,సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగ మూడు దినాలు కీలకంగా పరిగణించి ఎర్ర చందనం కదలికలపై గట్టి నిఘా ఏర్పాటు చేశామన్నారు. అడవుల్లో ఎర్రచందనం చెట్లు నరకడం, జంతువులను వేటాడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఆయనవెంట రాపూరు అటవీ శాఖ రేంజి అధికారి పందిళ్ల రవీంద్రబాబు, టెక్నికల్ ఆఫీసర్ దుర్గ ప్రసాద్, అటవీశాఖ సిబ్బంది రసూల్ తదితరులున్నారు.

8నుంచి క్రీడా పోటీలు

ప్రజాశక్తి-రాపూరు : 98వ గ్రిగ్ మెమోరియల్ టోర్నమెంట్‌లో భాగంగా.. జిల్లా సెకండరీ స్కూల్స్ అథ్లెటిక్ అసోసియేషన్ గేమ్స్, స్పోర్ట్స్ నిర్వహణ కోసం సెంట్రల్ జోన్ స్థాయి క్రీడా సంబరాలను రాపూరు కేంద్రంగా నిర్వహిస్తున్నామని వెంకటగిరి శాసన సభ్యులు ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. ఫిబ్రవరి 8,9,10 తేదీల్లో జోన్ స్థాయిలో, ఫిబ్రవరి 15,16,17 తేదీల్లో జిల్లా స్థాయి క్రీడా సంబరాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలతో పాటు ఇంటిగ్రేటెడ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల ప్రాంగణాలు సంబధిత అధికారులతో కలిసి పరిశీలించారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని డిసిపల్లిలో మండలి పూజ ముగింపు సందర్భంగా సహస్రాధిక ప్రతిష్టాచార్యులు కనుమళ్ల సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో శ్రీ పంచముఖ శక్తి గణపతి దేవాలయం వద్ద విశేష అభిషేకాలు, పూజలు, శాంతి హోమాలు నిర్వహించారు. శ్రీ పంచముఖ శక్తి గణపతి స్వామి వారి సేవకు ఆత్మకూరు నీటి పారుదల శాఖ ఈఈ రాపూరు వెంకటేశ్వర్లు- సురేఖ దంపతులు ఉభయకర్తలుగా స్వామివారికి ధూప దీప నైవేద్యాలతో విశేష పూజలు నిర్వహించారు. వైదిక కార్యక్రమాలు సందర్భంగా పంగులూరు విద్యాసాగర్,రెడ్డెం శ్రీనివాసులు రెడ్డి (సందింటి), చిలకా మస్తాన్ రెడ్డి ,గవిని విజయ భాస్కర్, కర్నా చిన్న మాల్యాద్రి రెడ్డి తదితరులు అన్నదానం విశేషంగా నిర్వహించారు. కార్యక్రమంలో రేవూరు రమణారెడ్డి, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గ శాసన సభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి జన్మదిన వేడుకలను వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహిం చారు. తొలుత పట్టణంలోని అన్నపూర్ణా సమేత విశ్వేశ్వరస్వామి ఆలయంలో పట్టణ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, సిండికేట్ ఫార్మర్స్ సొసైటి చైర్మన్ నాగులపాటి ప్రతాప్‌రెడ్డిల ఆధ్వర్యం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుల్తాన్ షాహిద్ దర్గాలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సర్ధార్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. స్థానిక చర్చిలలో వైసిపి ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షు లు కొండా వెంకటేశ్వర్లు, నాయకులు నందవరం ప్రతాప్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మొలబంటి రాజశేఖర్, మహబూబ్ బాషా, పొడమేకల పెంచల య్య, చెరుకూరు కామాక్షయ్యనాయుడు, నాయకులు పెమ్మసాని శ్రీనివాసులు నాయుడు, ఆంద్రా సుబ్బారెడ్డి, పుచ్చల పల్లి రవికుమార్ రెడ్డి, హరికిషోర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, సుబ్బారెడ్డి, చిన్నపరెడ్డి, జమ్రు, ముతీవర్, సయ్యద్ జమీర్ బాషా, సురేష్ యాదవ్, సురేంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయం లో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ ఆధ్వర్యంలో విక్రమ్‌రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, పట్టణ వైసిపి కన్వీనర్ అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, వైస్ చైర్మన్లు షేక్ సర్ధార్, డాక్టర్ కెవి శ్రావణ్ కుమార్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



ఆత్మకూరులో...

ప్రజాశక్తి-మర్రిపాడు : ఆత్మకూరు నియోజకవర్గ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి 50వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వైసిపి నాయకులు దుగ్గిరెడ్డి కృష్ణప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ కటౌట్ ఏర్పాటు చేసి బాణసంచా కాల్చి, 50కేజీల కేక్‌ను కట్ చేసిశు భాకాంక్షలు తెలియజేసి ఘనంగా వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సుబ్బిరెడ్డి, వైసిపి నాయకులు శ్రీనివాసులు నాయుడు, కె.శ్రీనివాసులు నాయుడు, సిద్ధంరెడ్డి మోహన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, బేరి రామ్మోహన్ రెడ్డి, మౌలాలి, నారాయణస్వామి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మర్రిపాడులో..

క్రీడా ప్రాంగణం ప్రారంభం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో సిపిఎం సీనియర్ నేత, మాజీ ఎంఎల్ఎ జక్కా వెంకయ్య క్రీడా ప్రాంగణాన్ని శుక్రవారం సిపిఎం పట్టణ కార్యదర్శి కొప్పోలు డేవిడ్‌రాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం డివైఎఫ్ఐ జెండాను డివైఎఫ్ఐ మాజీ సీనియర్ నాయకులు పి.జిలాని జెండా ఎగురవేశారు. సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సంధాని జక్కా వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. క్రీడాకారులను ఉద్దేశించి డేవిడ్‌రాజు, సంధాని మాట్లాడుతూ యువకులు చెడు వ్యసనాలకు పోకుండా ఉండాలని పిలుపునిచ్చారు. యువత డివైఎఫ్ఐ ఆశయాలకు అనుగుణంగా పని చేయాలన్నారు. నిరుద్యోగ సమస్య పోవాలంటే - పోరాటమే మార్గమన్నారు. అనంతరం క్రీడలలో భాగంగా క్రికెట్ మైదానాన్ని యుటిఎఫ్ నాయకులు కె.సురేష్ కట్ చేసి ప్రారంభించారు. ఉమ్మడి రాష్ట్ర ఉద్యమ ఉపాధ్యాయులు ఎమ్‌డి సాదిక్ హుస్సేన్ బ్యాటింగ్ చేయగా సిఐటియు నాయకులు ఎ.మహేష్ బౌలింగ్ చేసి కాటన్ ప్రారంభించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు నందా శ్రీను, జీవన్, రాబర్ట్, రాకేష్, పి శ్రీనివాసులు, హరిబాబు, సుల్తాన్ అభిరాం, ప్రజానాట్యమండలి నాయకులు గద్దర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.



జక్కా వెంకయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

ఎస్ఐ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-మర్రిపాడు

మర్రిపాడు మండల నూతన ఎస్ఐగా విశ్వనాథ్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ఎటువంటి సంఘటనలు జరుగకుండా కృషి చేస్తామన్నారు. మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు.

ఘనంగా 'సుబ్బారావు' జయంతి

ప్రజాశక్తి-కావలి



డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో పుచ్చల పల్లి చిన్నమ్మ ఆరోగ్య సదనం సహకారంతో శుక్రవారం డాక్టర్ "యల్లాప్రగడ సుబ్బారావు" జయంతి వారోత్సవాల సందర్భంగా కావలి రాజీవ్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ యల్లాప్రగడ సుబ్బారావు టెట్రాసైక్లిన్, హెట్రాజాన్, ఫోలిక్ ఆమ్లము విటమిన్ బి12.వంటి అనేక అద్భుత ఔషధాలను ప్రపంచానికి అందజేసి, ప్రపంచ శాస్త్రవేత్తల ప్రశంసలు పొందిన గొప్ప భారతీయ వైద్య శాస్త్రవేత్తయెల్లాప్రగడసుబ్బారావు అన్నారు. ప్రపంచములోని వైద్య శాస్త్రవేత్తలు ఆయనను అద్భుత ఔషధాల సృష్టికర్తగా కొనియాడారన్నారు. దోమకాటు వల్ల సంక్రమించే బోదకాలు, టైఫాయిడ్, పాండురోగం వంటి వ్యాధుల నివారణకు వాడే హెట్రాజన్‌ను కూడా కనిపెట్టారన్నారు. అంతేకాదు క్షయ రోగానికి శాశ్వతమైన ఐసోనికోటి నికాసిడ్, హైడ్రాక్సైడ్ మందులను కనిపెట్టారని తెలిపారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు మేఘనాథ్ చౌదరి, డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ మనోహరరెడ్డి, డైరెక్టర్ తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి, సి.ఒ. సునీత తదితరులు పాల్గొన్నారు.

'రైతువాణి' క్యాలెండర్ అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్



ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో 2023వ సంవత్సరం రైతు వాణి క్యాలెండర్, డైరీలను శుక్రవారం ఆత్మకూరు ఆర్‌డిఓ కరుణ కుమారిని కలిసి అందజేశారు. పట్టణంలోని ఎపిఎస్‌పిడిసిఎల్ డిఇ జనార్ధన్‌కి ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్ బాబుకు జిల్లా కౌలు రైతు సంఘ నాయకులు గంటా లక్ష్మీపతి, మండల రైతు సంఘ నాయకులు లక్కు కృష్ణప్రసాద్, కృష్ణమోహన్, చిట్టమూరు సుబ్బారెడ్డి, పి.వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

కత్తెర పురుగు నివారణపై అవగాహన



సీతారామపురంలో...

ప్రజాశక్తి-సీతారామపురం

మండలంలోని బసినేనిపల్లి రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం మొక్కజొన్న పంటను ఆశించు కత్తెర పురుగు సమగ్ర సస్యరక్షణ పైన, కలుపు నివారణపై ఆత్మ డి.పి.డి. శివనారాయణ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కృషి విజ్ఞాన కేంద్రం సస్యరక్షణ శాస్త్రవేత్త డాక్టర్ డి.విజయ్ కుమార్ నాయక్ కత్తెర పురుగు నివారణపైన రైతులకు అవగాహన కల్పించి 5 మంది రైతులకు కృషి విజ్ఞాన కేంద్రం తరుపున కత్తెర పురుగు నివారణకు లింగాకర్షక బుట్టలు, వేపనూనె, కొన్ని రకాల పురుగు మందులను పంపిణీ చేశారు. అదేవిధంగా పంటల ఉత్పత్తి శాస్త్రవేత్త డాక్టర్ కె.కిరణ్ కుమార్ రెడ్డి కలుపు నివారణ పైన శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు చెన్నా రెడ్డి, శ్రీనివాస్ చక్రవర్తి, గ్రామ వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని కంపసముద్రం గ్రామంలో నంద్యాల తెల్ల జొన్న-5 అనే జొన్న రకం ప్రదర్శనను కృషి విజ్ఞాన కేంద్రం, పంటల ఉత్పత్తి విభాగం శాస్త్రవేత్త డాక్టర్ కె.కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ రకం మిగిలిన రకాల కన్నా మెరుగ్గా ఉండి పురుగులు, తెగుళ్లను తట్టుకొని ఉండటం గమనించామన్నారు. సస్యరక్షణ శాస్త్రతవేత్త డాక్టర్ డి.విజయ్‌కుమార్ నాయక్ మాట్లాడుతూ అదే గ్రామంలో ఇతర రకాల జొన్నల వంగడాలలో టర్సికం ఆకు ఎండు తెగులు తీవ్రత ఎక్కువగా ఉందన్నారు. కార్యక్రమం లో ఆత్మ డి.పి.డి. జి.శివనారాయణ, వ్యవసాయ అధికారి బి.ఎస్. శ్రీనివాస్ చక్రవర్తి పాల్గొన్నారు.



ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విడవలూరు

ప్రజాశక్తి దినపత్రిక నూతన క్యాలెండర్‌ను ముదివర్తి గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకుడు, గ్రామ పెద్ద కొండూరు వెంకటసుబ్బారెడ్డి తన నివాసంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలువలతో కూడిన దినపత్రికగా 'ప్రజాశక్తి' కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో కొండూరు లక్ష్మీనారాయణరెడ్డి, బాలయ్య, మహేందర్‌రెడ్డి, కోదండరామిరెడ్డి, గోపాలయ్య, వెంకయ్య, రఘు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లు బాధ్యతగా పనిచేయాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మండలంలోని వలంటీర్లు బాధ్యతగా పని చేయాలని ఎంపిడిఒ సి.శ్రీనివాసులు తెలియజేశారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందజేసి మీ పంచాయతీల్లో ప్రజల మన్నలను పొందాలని ఆయన కోరారు. 19 నుంచి వెంకటాచలంలోని యూత్ కేంద్రంలో ఆపద మిత్ర శిక్షణా కార్యక్రమాలు ప్రారంభిస్తామన్నారు. మండలంలోని అప్పారావు పాలెం, బండారు పల్లి గ్రామ వలంటీర్లు పాల్గొన్నాలని ఆయన సూచించారు. సమావేశంలో అప్పారావు పాలెం, పంచాయతీ కార్యదర్శులు నరసింహాలు, ఆనంద్, రెండు గ్రామాల వాలంటీర్లు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న తహశీల్దారు పద్మావతి

అర్హులందరికీ పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి-జలదంకి

ప్రభుత్వ భూములు పొంది ఉన్న అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పట్టాలు మంజూరు చేస్తామని తహశీల్దారు పద్మావతి అన్నారు. అన్నవరం సచివాలయం కేంద్రంలో శుక్రవారం సర్పంచ్ గుమ్మడి మార్తమ్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ భూములు పొందిన వారి నుండి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పాలవల్లి మాలకొండారెడ్డి, అన్నవరం ఎంపిటిసి సభ్యులు కోర్సుపాటి మహదేవరెడ్డి, వైసిపి నాయకులు గుమ్మిడి రమేష్, విఆర్ఒ శివకుమార్, విఆర్ఎలు వి.బాబు, సిహెచ్.మల్లికార్జును పాల్గొన్నారు.

భోగి మంటల్లో జిఒ నెంబర్ ఒకటి

ప్రజాశక్తి-కావలి

కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి పార్టీ శ్రేణులతో కలసి, కావలి పార్టీ కార్యాలయం బయట భోగిపండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఇటీవల ప్రభుత్వం మొండి వైఖరితో అమలుపరిచిన చీకటి జిఒ నెంబర్ 1 కాపీలను భోగిమంటల్లో వేసి దహనం చేశారు. "సైకో పోవాలి... సైకిల్ రావాలి"అనే నినాదాలతో కార్యాలయ ప్రాంగణాన్ని హోరెత్తించారు. ఈ సందర్భంగా పత్రికా విలేకరులతో సుబ్బానాయుడు మాట్లాడుతూ జగన్‌రెడ్డి పాలన సైకో పాలనగా ఉందని, నలుగురు కలిసి స్వేచ్ఛగా తిరిగెందుకు వీలు లేకుండానే ఇటువంటి జిఒలను అమలుపరుస్తున్నారని, మొన్నటి రోజున చలో కావలికి దళితులు పిలుపునిస్తే కావలి పట్టణంలోఎన్నడూ చూడని విధంగా వేలాదిగా పోలీసులను దింపే అవసరం ఉందా? అని ప్రశ్నించారు. దళితులపై మారణ హోమాన్ని సృష్టిస్తున్న జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపే రోజులు దగ్గర పడ్డాయన్నారు.



భోగి మంటల్లో జిఒ కాపీలను దహనం చేస్తున్న టిడిపి నేతలు

ఇస్కపల్లిలో ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-అల్లూరు

మండలంలోని ఇస్కపల్లి శివాలయం, గంగమ్మగుడి ప్రాంగణంలో శుక్రవారం బిఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను ఏర్పాటు చేశారు. రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు మొదటి బహుమతి రూ.5000, రెండవ బహుమతి రూ.4000, మూడవ బహుమతి రూ.3000 అలాగే 10మంది మహిళలకు రూ.1000 పాల్గొన్న మహిళలకు చీరలు అందించినట్లు కావలి మాజీ ఎఎంసి చైర్మన్ దేవరాల సుబ్రహ్మణ్యం తెలియజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయవాడకు చెందిన డాక్టర్ ఏలూరు సింధులక్ష్మి విచ్చేసి ముగ్గులను పరిశీలించినట్లు తెలిపారు. ఈ క్రమంలో బీద చైతన్య, అయ్యప్ప తదితరులున్నారు.



అనాథ మహిళకు ఆశ్రయం

ప్రజాశక్తి-బిట్రగుంట

మతిస్థిమితం లేక ప్రకాశంజిల్లా ఒంగోలులో తిరుగుతున్న 35సంవత్సరాలు వయస్సు ఉన్న మహిళ అనారోగ్యంతో తన వారికి దూరమై తిండి లేక, వైద్యం లేక రోడ్డుమీద తిరుగుతున్న అనాథ మహిళకు మేమున్నాం అంటూ పండుగ రోజున భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ, స్వచ్ఛంద సేవాసంస్థ అధినేత డాక్టర్ కట్టిపల్లి సింహాద్రి, భవానిలు హక్కున చేర్చకొని తమ ఆదరణ కేంద్రంలో ఆశ్రయం కల్పించారు. ఈ సందర్భంగా సింహాద్రిరావు మాట్లాడుతూ అనాథ మహిళలకు వైద్య సహాయం అందించి, తమ ఆదరణ కేంద్రంలో ఉంచి సపర్యలు చేస్తామని తెలిపారు.



మాట్లాడుతున్న సెబ్ సిఐ నరహరి

సారారహిత గ్రామంగా 'మూర్తిరాజుపురం'

ప్రజాశక్తి-అల్లూరు

సారా రహిత గ్రామంగా మూర్తిరాజపురం గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దామని కోవూరు సెబ్ సిఐ నరహరి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని సింగపేట పంచాయతీ పరిధిలోని మూర్తిరాజుపురం గ్రామంలో మాదక ద్రవ్యాలపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెడి శ్రీలక్ష్మి ఆదేశాల మేరకు ఎఇఎస్ కృష్ణ కిషోర్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. గత మే నుండి ఇప్పటివరకు ఇక్కడ ఎలాంటి కేసులు నమోదు కాలేదని తెలియజేశారు. తిప్ప తరహాలో ప్రభుత్వం ద్వారా రుణాలు ఇప్పించాలని గ్రామస్తులు కోరగా సంబంధిత విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో పొదుపు మహిళలు, విద్యార్థులు, గ్రామస్తులు, ఎస్ఐలు శ్రీనివాసరావు, శ్రీధర్, కానిస్టేబుల్లు మస్తాన్, పౌలు, రాజు పాల్గొన్నారు.

ఈ క్రాప్ నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి-అల్లూరు

మండలంలోని వ్యవసాయ రైతులందరూ ఈ క్రాప్ నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వేణుగోపాలరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పంట నమోదు చేసుకుంటే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని తెలియజేశారు. తద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పండించిన ధాన్యాన్ని విక్రయించేందుకు దోహదపడుతుందన్నారు. పాస్‌బుక్, 1బి, ఆధార్ కార్డును తీసుకొని ఆయా రైతు భరోసా కేంద్రాలలో సంప్రదించాలని కోరారు.

పిల్లలను ఆదుకోవడం అభినందనీయం

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం వెంగళరావు నగర్లో ఉన్న సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో సంస్థ సంరక్షణలో ఉన్న 18 మంది పిల్లలకు నెలవారీ నిత్యావసర వస్తువులు, బియ్యం, పోస్టాఫీసులో ప్రతినెలా రూ.1000 డిపాజిట్ చేస్తున్న పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ బి.సతీష్, సంస్థ ఉపాధ్యక్షుడు బుర్లా.రఘుకుమార్‌రెడ్డి, డాక్టర్.సతీష్ కుమార్తె బి.అక్షిత, సంస్థ అధ్యక్షుడు సురేంద్ర పాల్గొని పిల్లలకు నిత్యావసర వస్తువులు, పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.సతీష్ మాట్లాడుతూ సంయుక్త సేవాసంస్థ ద్వారా కావలి పట్టణం, పరిసర ప్రాంతాల్లో తల్లిదండ్రులు ఇద్దరూ లేదా ఒకరు లేక నిరాదరణ కరువైన పిల్లల్ని అక్కున చేర్చుకుని వారి సంరక్షకుల వద్దనే ఉంచి ప్రతి నెలా వారికి అవసరమైన నిత్యావసర వస్తువులు బియ్యం పోస్టాఫీసులో డిపాజిట్ చేస్తున్న పుస్తకాలను అందజేయడమే కాకుండా ప్రతి రోజూ సంస్థ కార్యాలయంలో ఈ పిల్లలకు ఉచితంగా ట్యూషన్లు కూడా చెప్పడం సంతోషంగా ఉందని తెలిపారు. వీరిలో ఒకరి మేము కూడా సంరక్షణ కోసం బాధ్యత తీసుకోవడం చాలాసంతోషంగా ఉందని తెలిపారు. ఇటువంటి పిల్లల్ని గుర్తించి దాతలకు తెలియజేసి వారి ద్వారా ఆ పిల్లకు సంయుక్త సేవా సంస్థ ద్వారా సంరక్షణ ఏర్పాటు చేస్తున్న సంస్థ అధ్యక్షుడు సురేంద్ర కృషి అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో కుట్టు శిక్షణ నేర్చుకుంటున్న మహిళలు పాల్గొన్నారు.



సరుకులు అందజేస్తున్న సంస్థ సభ్యులు

ఎంఎల్ఎగా పోటీచేసే అవకాశం కల్పించాలి

ప్రజాశక్తి-కావలి



రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో కూడా నాయీ బ్రాహ్మణులకు శాసనసభ సభ్యులుగా పోటీ చేసే అవకాశం కల్పించాలని టిడిపి బి.సి.సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఉప్పుటూరు బాలగురుస్వామి టిడిపి అధినేతలను ప్రకటనలో కోరారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ "తెలంగాణాలో మొట్టమెదటి ఎంఎల్ఎ సీట్ నాయీ బ్రాహ్మణులకి ఇస్తాము" అని ప్రకటించిన టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి, తెలంగాణా టిడిపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్‌కి రెండు తెలుగు రాష్ట్రాలలోని నాయీబ్రాహ్మణులు ధన్యవాదాలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.